క్లుప్తంగా

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: అభివృద్ధి పనులపై నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల మంగళవారం కార్పొరేటర్లు, వాటర్ వర్క్స్ అధికారులతో మలక్‌పేటలో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ల వారీగా నీటి సరఫరా, డ్రైనేజీ, పాడైన మ్యాన్‌హోల్స్, లీకేజీలు తదితర సమస్యలపై అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త పనులకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు, ఎంఐఎం నాయకులు, వాటర్ వర్క్స్ సీజీఎం, జీఎం, డీజీఎం, ఏరియా మేనేజర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

మలక్‌పేట: డివిజన్ పరిధిలోని పార్కులను సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మూసారంబాగ్ కార్పొరేటర్ భొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన శాలివాహననగర్ పార్కు అభివృద్ధి పనులు ప్రారంభించారు. పార్కులో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీవాసులు జక్కా మోహన్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, నందు, దిలీప్, బీజేపీ నాయకులు సురేందర్, కొప్పుల దినేష్, పరశురామ్, ఎస్ఎఫ్ఏ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన స్వాగతం



విద్యార్థులతో ఉపాధ్యాయుల బృందం

చంచల్‌గూడ: వేసవి సెలవులు ముగియడంతో పాఠశాలలు తెరుచుకున్నాయి. ఈ క్రమంలో మంగళవారం చంచల్‌గూడలోని కాలాడేరా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యున్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి తెలిపారు.

గడువు పొడిగించండి



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

చైతన్యపురి: బీసీ వర్గాలకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించే పథకం దరఖాస్తు గడువు పొడిగించాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా గడ్డిఅన్నారం అధ్యక్షుడు బొమ్మరాజు సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సరూర్‌నగర్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు పొందేందుకు ఆలస్యం అవుతున్నందున గడువు పొడిగించాలన్నారు. అన్ని బీసీ కులాలకు ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, నాయకులు దాసరి ప్రకాష్, పాల్కం ప్రశాంత్‌ముదిరాజ్, సురేష్‌కిరణ్, ఒంకార్, వెంకటేశ్‌చారి. మొగిలి శివరాం, రావుల శరత్, రవికుమార్ పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం ప్రోటోకాల్ పాటించాలి

అంబర్‌పేట: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో అధికార యంత్రాంగం ప్రోటోకాల్ పాటించాలని గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ఓ ప్రకటనలో సూచించారు. నియోజకవర్గంలో జరిగే అధికార కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారిక కార్యక్రమాల్లో సైతం తమ ఫోటోలను ఫ్లెక్సీల్లో పొందుపరచకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా దశాబ్ది ఉత్సవాల్లో ప్రోటోకాల్ వివాదానికి తావులేకుండా అధికారులు వ్యవహరించాలని ఆమె కోరారు.

మహిళా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
- పలురంగాల్లో మహిళల నిర్ణయాత్మక పాత్ర
- మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ
- ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు యెగ్గే మల్లేషం, దయానంద్

మన్సూరాబాద్: తెలంగాణలో అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మన్సూరాబాద్ చింతలకుంటలోని ప్రలవి గార్డెన్స్‌లో మంగళవారం మహిళా సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీలు యెగ్గే మల్లేషం, దయానంద్, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దుసుకుపోతున్నారని, పలు రంగాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారనానరు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్స్, ఆరోగ్య మహిళ, త్వరలో గృహలక్ష్మి పేరిట ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల రక్షణకు షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్లు, మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులను పెంచి వారికి అండగా నిలిచామన్నారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదుగేందుకు విలేజ్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి, గ్రామ సంఘం నిధులతో రుణాలు కల్పించి జీవనోపాధిని కల్పిస్తుందన్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులు వ్యాపారులుగా, చిన్న తరహా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఆశావర్కర్లకు, అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు పెంచినట్లు తెలిపారు. స్వయం సహాయక గ్రూప్‌ల సంఖ్య పెరిగిందన్నారు.

మహిళల్లో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే సతీమణి

జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే సతీమణి దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి మహిళల్లో ఉత్సాహం నింపారు. మహిళలకు కేసీఆర్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు అర్థికంగా ఎదిగినప్పుడే సామాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్, సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్లు మారుతీ దివాకర్, హరికృష్ణయ్య, హయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సుష్మిత, డీఆర్‌డీఏ ప్రతినిధి శీరీష, బలరామ్, మమత, కృష్ణవేణి, టీఆర్ఎస్ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని కులాలకు రూ. లక్ష ఆర్థిక సాయం వర్తింపజేయాలి



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ నాయకులు

చైతన్యపురి: బీసీ జాబితాలోని 130 కులాలకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఎంబీసీ కులాలకు బీసీ జాబితాలోని 14 కులాలకు మాత్రమే ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని, దీని వల్ల మిగిలిన కులాలకు అన్యాయం జరుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. అన్ని బీసీ కులాలలకు ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో చంపాపేట బీసీ సెల్ అధ్యక్షుడు బి.గోపాల్, గౌని అనసూయ, నర్ర శ్రీనివాస్ కురుమ, కొత్తపేట అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, హస్తినాపురం అధ్యక్షుడు సత్యం చారి, నాయకులు చేకోని మల్లేష్‌గౌడ్, శివగౌడ్, గౌర శ్రీనివాస్, టిల్లు యాదవ్, రాణిగౌడ్, శ్రవణ్‌కుమార్, కనకేశ్వర్, నాగరాజు, కృష్ణసాగర్, శ్రీశైలంయాదవ్, రవీంద్రచారి, రాంచందర్ పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం



హోమంలో పాల్గొన్న భక్తులు

మన్సూరాబాద్: డివిజన్ హయత్‌నగర్ పరిధి బాలాజీనగర్‌కాలనీలోని నల్లపోచమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. మంగళవారం నవ దుర్గాదేవి హోమ, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు వేడుకలకు కాలనీవాసులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని, ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు చేపడుతున్నామని ఆలయ నిర్మాణ దాత పల్లే స్వరూప హన్మంత్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మిర్యాల ప్రభాకర్ తెలిపారు.

మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం



స్వర్ణలతారెడ్డిని సన్మానిస్తున్న అధికారులు

సైదాబాద్: మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సైదాబాద్‌లోని పద్మావతి కల్యాణ మండపంలో జీహెచ్‌ఎంసీ అధికారులు తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలతారెడ్డి మాట్లాడుతూ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ తదితర పథకాలతో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో మహిళలకు ప్రత్యేక వేడుకలకు ఒకరోజు కేటాయించడం మహిళాభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొనానరు. అనంతరం జీహెచ్‌ఎంసీ, యూసీడీ అధికారులు, పలువురు మహిళలు సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డిని సన్మానించారు.

బోనాల జాతరను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నడికుడ జయంతరావు

చంపాపేట: లోయర్ ట్యాంక్ బండ్ కనకాల కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఈనెల 22న నిర్వహించనున్న కుమ్మరి కులస్తుల బోనాల జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుమ్మరి కులస్తులు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర కుమ్మరి సంఘ అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు అన్నారు. మంగళవారం చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని ఆనంద్ ఫంక్షన్ హాల్‌లో సంఘ ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయంత్‌రావు మాట్లాడుతూ...బోనాల జాతరకు హాజరయ్యే కుమ్మరి కులస్తులు తప్పని సరిగా వంటలు వండేందుకు మట్టి పాత్రలు, కుండలను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, నిమ్మలూరి శ్రీనివాస్, వీరేశం, నాగపురి నగేష్, గోవర్ధన్, చంద్రయ్య, రాదారపు లక్ష్మి, సుజాత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువ పనులు వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న మధుసూదన్‌రెడ్డి

చంపాపేట: చంపాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కొనసాగుతున్న వరదనీటి కాలువల పనులను వేగవంతం చేయాలని స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం ఆయన జలమండలి అధికారులతో కలిసి రాజిరెడ్డినగర్, మారుతీనగర్ కాలనీలో కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల పనులు చివరి దశలో ఉన్నాయని భారీ వర్షాలు రాకముందే పనులు పూర్తిచేసి లోతట్టు కాలనీలకు వరద ముంపు సమస్య నుంచి విముక్తి కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఏఈ సురేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ రమ్యభారతి, సిబ్బంది రాజేందర్, కాలనీ వాసులు బాల్‌రెడ్డి, బాబర్, ప్రేమ్‌కుమార్, సోమేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్ నాయుడు, అమిత్, సుమిత్, అంజి తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

సైదాబాద్: ఇంట్లో నుంచి చెప్పకుండా బయటికి వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సింగరేణి వాంబే కాలనీకి చెందిన మొగిలి నరసింహ భార్య మొగిలి శిరీష (20) సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తుంది. సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లిన శిరీష తిరిగి రాలేదు. అమె ఫోన్ సైతం స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించినా ప్రయోజనం కనిపించలేదు. దీంతో ఆమె భర్త నరసింహ ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీసీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి



మంత్రి గంగులకు వినతిపత్రం అందజేస్తున్న కిరణ్‌కుమార్ గౌడ్

కాచిగూడ: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్రంలోని బీసీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థి ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఐఐటీ, ఐఐఎం, ఏఐఐఎంఎస్, ఎన్ఐటీ, కేంద్ర విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో చదువుతున్న బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని, ప్రతి ఏటా మహాత్మజ్యోతిరావు పూలే విదేశీ విద్య నిధి స్లాట్స్ రూ.2500లకు పెంచాలన్నారు. ప్రతి విశ్వవిద్యాలయంలో పూలే పరిశోధన కేంద్రాలను స్థాపించి పీహెచ్‌డీ చేస్తున్న బీసీ విద్యార్థులకు స్పెషల్ ఫెలోషిప్‌లను అందజేయాలని కోరారు. బీసీ యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రతి మండలంలో ప్రవేశపెట్టాలని, ఆటస్థలంతో పాటు బీసీ విద్యార్థులకు శాశ్వత హాస్టల్ భవనాలను నిర్మించి, నెలవారీ అలవెన్సు రూ.2500 అందజేయాలన్నారు. బీసీ పీహెచ్‌డీ విద్యార్థులకు స్పెషల్ డేటా స్కీమ్‌తో పాటు ప్రభుత్వం ఉచితంగా లాప్‌టాప్‌లను అందజేయాలన్నారు. బీసీ యువ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక శిక్షణనిచ్చి టీహబ్ ద్వారా స్టార్టప్‌ల ఏర్పాటుకు అవకాశం కల్పించాలన్నారు. న.సాయికిరణ్, వెంకటదాస్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా సంక్షేమ సంఘం ఎన్నికలు...

వనస్థలిపురం: వనస్థలిపురం నివాసితుల సంక్షేమ సంఘం ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. గత కమిటీ కాలపరిమితి ముగియడంతో నూతన కమిటీ ఎన్నికకు కాలనీ సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. కాలనీవాసులు రెండు గ్రూపులుగా విడిపోవడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ ఆఫీసర్‌గా మహదేవ్ కొంకతి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌గా సిద్దుల జ్ఞానేశ్వర్, అడ్వైజర్ అండ్ కన్వీనర్‌గా కొలిశెట్టి లక్ష్మయ్య నియమిలయ్యారు. కాగా ఈ నెల 25 వరకు మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ లక్ష్మయ్య తెలిపారు. కాలనీలో సుమారుగా 2 వేల గృహాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు 550 మంది మాత్రమే సభ్యత్వం తీసుకున్నారని, మిగతా వారు కూడా 25లోగా సభ్యత్వం తీసుకుని ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా లింగాల హరిగౌడ్



సైదాబాద్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సైదాబాద్‌కు చెందిన పార్టీ సీనియర్ బీసీ యువ నాయకుడు లింగాల హరిగౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ పటిష్టతకు కృషి చేసే కార్యకర్తలకు బీజేపీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. పార్టీ తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానానరు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలుపొందేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ప్రధానకార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సమాచారం

రైతు బజారులో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతు బజారుల్లో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో) టమాట 39, వంకాయ 28, బెండ 40, పచ్చి మిర్చి 75, కాకర 45, బీర 35, క్యాబేజి 13, ఫ్రెంచిబీన్స్ 85–115, క్యారెట్ 50, దొండ 25–28, చిక్కుడు 85, గోకర 40, బీట్‌రూట్ 23, క్యాప్సికం 55, ఆలు 20, దోస 15, సొర 13, పొట్ల 18, ఉల్లి 14, చామగడ్డ 35. ఈ ధరలు బుధవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతు పనుల కారణంగా బుధవారం ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ హన్మంత్ రెడ్డి తెలిపారు.

- ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ఎంసీహెచ్ కాలనీ, రేస్‌కోర్స్ రోడ్, లైబ్రరీ పీటీ, వాణీ స్కూల్ పరిసర ప్రాంతాలు
- ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విజయ్‌నగర్, శంకర్‌నగర్, పద్మానగర్, హైలక్, బాడీగార్డ్ లేన్, అజంతా కాలనీ, మలక్‌పేట మటన్ మార్కెట్, అంబేద్కర్ నగర్, పీటీసీ ఆఫీస్, అన్నపూర్ణ అపార్ట్స్, బాదంగల్లీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయన పేర్కొన్నారు.

సంప్రదాయ కళలను ఆదరించాలి



కళాకారిణులను సన్మానించిన సంస్థ ప్రతినిధులు

సైదాబాద్: ప్రాచీన కాలం నుంచే దేశంలో సంప్రదాయ సంగీత, నృత్య కళలు అలరారుతున్నాయని వాటిని ఆదరించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని శ్రీజ్ఞాన సరస్వతి సంగీత నృత్య సంస్థ చైర్మన్ వాణిరమణ అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్, వైజ్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కళాకారిణిలను వైజ్ మెగా క్వీన్ బిరుదులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కళాకారులు తమ హావభావాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో కళలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. సంస్థ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయ కళల్లో తెలుగు మహిళలు ప్రముఖులుగా నిలవడం అందరికీ గర్వకారణమన్నారు. వైజ్ మెగా క్వీన్ బిరుదు అందుకున్న కళాకారిణులు శ్రావ్య మృదుల, దీపిక, శివానీరావు, స్రవంతి, శ్రీలాస్య, సంధ్య, ప్రవంతి శ్రీకార్‌లను సంస్థ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో రామలింగేశ్వరరావు, షహన, రాముగౌడ్ పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనాల తరలింపు



వాహనాలను తొలగించిన దృశ్యం

వనస్థలిపురం: వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వెనకవైపు రోడ్డుకు ఇరువైపులా సీజ్ చేసిన వాహనాలను పార్కింగ్ చేసిన పోలీసులు ఎట్టకేలకు వాటిని అక్కడినుంచి తరలించారు. సీజ్ చేసిన వాహనాలను ఏళ్ల తరబడి పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై నిలిపి ఉంచడంతో కాలనీవాసులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో గత మార్చిలో కాలనీవాసుల కోరిక మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఏసీపీ పురుషోత్తంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణలతో మాట్లాడి వాహనాలను అక్కడినుంచి తొలగించాలని సూచించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించి తట్టి అన్నారంలో స్థలాన్ని కేటాయించడంతో పోలీసులు వాహనాలను అక్కడికి తరలించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని రంగాల్లో మహిళలకు చేయూత



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: మహిళ సాధికారితకు వడ్డీలేని రుణాలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. మహిళల అభ్యున్నతి, శిశుసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. మంగళవారం అంబర్‌పేట్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒంటరి మహిళలకు ఫించన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆరోగ్యలక్ష్మి, పౌష్టికాహారం, కేసీఆర్ కిట్లు, షీటీమ్స్ వంటి అనేక వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు వేణుగోపాల్, జోష్న, రజిత, జ్యోతిబాయి, ఇన్‌స్పెక్టర్ ఎన్.శ్రేయలతో పాటు పలువురు బీఆర్ఎస్ మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పనులను సకాలంలో పూర్తి చేయాలి



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని బాగ్అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం డివిజన్‌లోని వినాయక్‌నగర్, రహత్‌నగర్ ప్రాంతాల్లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆమె అధికారులతో కలసి పరిశీలించారు. వర్షకాలం రావడంతో పనుల్లో ఇబ్బందులు తలెత్తుతాయని తగిన జాగ్రత్తలు తీసుకుని రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ప్రజా అవసరాల కోసం లక్షలాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధిపనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that, my client Sri M. Janardhan Reddy, S/o. M. Krishna Reddy, R/o. H.No. 1-31, Jangireddypally (v), Kalwakurti (M), Nagarkurnool (D), has entered into an agreement of sale to purchase the Open Land Plot bearing No. 73, admeasuring 208 sq yards in Survey No. 60, situated at Agriculture Colony, Karmanghat (v), Saroornagar (M), R.R. District., by paying the advance sale consideration from Smt A. Vijitha Reddy Rep by her Agreement of Sale cum GPA Holder 1) A. Venkateshwarulu S/o. A. Jangaiah, 2) A .Sai Kumar S/o. Venkataiah, R/o. Hastinapuram, RR District, who purchased it from his vendor Sri R. Malini Reddy, W/o. R. Madan Mohan Reddy through Registered sale deed vide Doc. No. 8134 /2005. If anybody is having any objections / claims / rights etc over the above stated property, inform the same in writing with support of documents to the undersigned within one week, failing which my client will proceed with sale transaction, treating no objection and thereafter no claims are entertained.

Sd/- B.SHIVA KUMAR
B. BHUSHAN, Advocates
Flat No.203, SV's Sreeja Residency,
Sri Ganesh Nagar, Bairamalguda,
Karmanghat, Hyderabad.
Cell No.98490 92719
Email: shivakumarjapal@gmail.com

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515 9912220363
9505507616 9912220365